


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
సెప్టెంబరు 23, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# హైవే పనుల్లో అలసత్వం వద్దు

**భూసేకరణ, పరిహారం పంపిణీలో నిర్లక్ష్యం చేస్తే వేటు తప్పదు**

**కలెక్టర్లు, ఆర్డీవోలకు సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరిక...**

**అక్టోబర్ కల్లా భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం**

**ఆర్ఆర్ఆర్ ఉత్తర, దక్షిణ భాగాల పనులు ఒకేసారి ప్రారంభించాలని ఎన్‌హెచ్‌ఏఐకి విజ్ఞప్తి**

**పలు ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష**



హైదరాబాద్: జాతీయ రహదారులకు సంబంధించిన భూ సేకరణ, పరిహారం ఖరారు, పంపిణీ విషయంలో అలసత్వం చూపే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లపై వేటు వేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. చిన్న చిన్న కారణాలతో పలు రహదారుల పనుల్లో జాప్యం జరగడం సరికాదని అన్నారు. వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. భూసేకరణ, పరిహారం పంపిణీని అక్టోబర్ నెలాఖరుకల్లా కచ్చితంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని, అదే సమయంలో రోడ్ల నిర్మాణంతో కలిగే లాభాలను రైతులకు వివరించడం ద్వారా ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. సోమవారం సచివాలయంలో.. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, అనుమతుల జారీ, నూతన ప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపై జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్)తో పాటు ఇతర శాఖలు, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రహదారులకు భూ సేకరణ, పరిహారం పంపిణీలో జాప్యంపై జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రశ్నించారు. 'కాలా'(కాంపిటెంట్ అథారిటీ ఫర్ ల్యాండ్ అక్విజిషన్) నుంచి నిధుల విడుదలలో జాప్యం జరుగుతోందని వారు చెప్పారు. అయితే ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు నిధులు వెంటనే విడుదల చేస్తున్నామని, కలెక్టర్లు పనులు త్వరగా చేయాలని అన్నారు. ఈ నేపథ్యంలోనే సీఎం.. కలెక్టర్లు, సంబంధిత ఇతర అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. పలుచోట్ల కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్లు చెప్పగా, వారంలోపు అడ్వకేట్ జనరల్‌తో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ రామకృష్ణారావును ఆదేశించారు.

**ఎప్పటికప్పుడు కొత్త కొర్రీలెందుకు?**

ట్రిపుల్ ఆర్ ఉత్తరభాగంపై కేంద్రం లేవనెత్తిన ప్రతి సందేహాన్ని నివృత్తి చేస్తున్నా ఎప్పటికప్పుడు కొత్త సమస్యలను ఎందుకు లేవనెత్తుతున్నారని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను సీఎం ప్రశ్నించారు. సందేహాలన్నింటినీ ఒకేసారి పంపాలని సూచించారు. ట్రిపుల్ ఆర్ ఉత్తర, దక్షిణ భాగాలను వేర్వేరు ప్రాజెక్టులుగా చూడొద్దని, రెండింటికీ ఒకే జాతీయ రహదారి నంబరు కేటాయించాలని, వెంటనే అనుమతులు మంజూరు చేసి ఏకకాలంలో పనులు ప్రారంభించాలని కోరారు.

**వెంటనే అనుమతులివ్వండి**

భారత్ ఫ్యూచర్ సిట-అమరావతి-మచిలీపట్నం 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెంటనే అనుమతులు ఇవ్వాలని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను ముఖ్యమంత్రి కోరారు. ఈ రహదారికి సమాంతరంగా రైలు మార్గం కూడా నిర్మించాలని, బెంగళూరు-శంషాబాద్ ఎయిర్‌పోర్ట్-అమరావతి మధ్య రైలు మార్గం

(మిగతా 2వ పేజీలో)



# అలైన్‌మెంట్ అడ్డగోలు మార్పుతో తీవ్ర నష్టం

**రీజినల్ రింగు రోడ్డు బాధితుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం: కేటీఆర్**

**నల్లగొండ, సూర్యాపేట, సంగారెడ్డి, గజ్వేల్ బాధితులతో భేటీ**

హైదరాబాద్ : రీజినల్ రింగు రోడ్డు(ట్రిపుల్ ఆర్) అలైన్‌మెంట్ మార్పుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రీజినల్ రింగు రోడ్డు మూలంగా ఎవరికీ నష్టం జరగకుండా కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, ప్రియాంక గాంధీతో ఎన్నికల ముందు హామీలు ఇప్పించారన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీని పూర్తిగా మరిచిపోయిందని మండిపడ్డారు. రీజినల్ రింగు రోడ్డు అలైన్‌మెంట్ మార్పుతో నష్టపోతున్న నల్లగొండ, సూర్యాపేట జిల్లాలతోపాటు సంగారెడ్డి, గజ్వేల్ నియోజకవర్గాలకు చెందిన బాధితులు సోమవారం తెలంగాణభవన్‌లో కేటీఆర్‌తో

(మిగతా 2వ పేజీలో)

# కష్టమైన పనులను గాలికొదిలేసింది

**అది ఆ పార్టీకి వారసత్వంగా వచ్చిన అలవాటు**

**అందుకే ఈశాన్యభారతం ఎంతో కోల్పోయింది**


**కాంగ్రెస్‌పై ప్రధాని ధ్వజం..**

**త్రిపుర, అరుణాచల్‌లో ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన**




ఈటానగర్/అగర్తలా: ఈశాన్య భారతంలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా గత కాంగ్రెస్ ప్రభుత్వాలపై ప్రధాని మోదీ విమర్శల వర్షం కురిపించారు. ఈశాన్యభారతంలో పర్యటనలో భాగంగా సోమవారం ప్రధాని త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్‌లలో రూ.5,100 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఈటానగర్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. "అరుణాచల్‌ప్రదేశ్‌లో కేవలం రెండు లోక్‌సభ స్థానాలే

(మిగతా 2వ పేజీలో)



# రెండవ రోజు భక్తులు కొలిచే అమ్మ వారి రూపం...బ్రహ్మచారిణి

బ్రహ్మచారిణి అమ్మవారు నవరాత్రుల రెండో రోజున ఆరాధించబడే దుర్గాదేవి రూపం.

గత జన్మలో సతీదేవిగా దక్షయజ్ఞంలో ప్రాణత్యాగం చేసిన ఆమె, తరువాత హిమవాన్ కుమార్తెగా పుట్టి శివుడి కోసం గాఢ తపస్సు చేసి బ్రహ్మచారిణి అమ్మవారు అయ్యారు.

బ్రహ్మచారిణి అమ్మవారిని పూజించడంతో మనసు స్థిరమై, సంయమనం మరియు సాధనలో పట్టుదల పెరుగుతుందిబీ ఉదయం తెల్ల పుష్పాలు, పాలు లేదా ఫలాహారం సమర్పించి హృదయపూర్వకంగా ప్రార్థించండి.

మంత్రం: "ఓం దేవీ బ్రహ్మచారిణ్యై నమః"
బ్రహ్మచారిణి అమ్మవారిని ఆహ్వానించేందుకు
సాధారణంగా 108 సార్లు జపించాలి

ఆర్టిస్ట్, స్టోరీ రైటర్
**బద్దుల కృష్ణ సాయి యాదవ్**

# రూ.50 వేల కోట్ల భూమికి విముక్తి

**95 ఆపరేషన్స్‌తో కాపాడింది 923.14 ఎకరాలు**

**గాజులరామారంలో కూల్చింది తాత్కాలిక నిర్మాణాలు**

**ఇండ్లు నిర్మించుకుని నివాసముంటే హైడ్రా కూల్చదు మీడియాతో హైడ్రా కమిషనర్**




# శ్రీనివాస కాలనీలో ప్రధాన రహదారిలో చెత్తాచెదారంతో దుర్వాసన!

### జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే అధికారులే లేరు .!

### మా కాలనీ చెత్త డంపింగ్ కేంద్రమ అధికారులు స్పందించాలి: బిఆర్ఎస్ నేత మద్ది ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం





హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ శ్రీ శ్రీనివాస కాలనీలో నిత్యం రద్దీగా ఉండే రహదారిలో చెత్త చెదారంతో కంపు వాసనతో ఉన్న జిహెచ్ఎంసి పట్టించుకోలేక పోవడం విడ్డూరమని, కాలనీ కమిటీ సభ్యులు తెలుపుతున్నారు, నిత్యం ఆ దారి గుండా పాఠశాల, కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు నడిచే దారిలో దుర్వాసన రావడంతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్నారు, శ్రీ శ్రీనివాస కాలనీ ప్రజలతో పాటు ఇతర కాలనీ ప్రజలు సాయిబాబా ఆలయానికి అతి సమీపంలో ఉండడం నిత్యం భక్తులు నడిచే దారి అక్కడి ప్రజలు ఉదయం వాకింగ్ కు వస్తారు సాయంత్రం యువకులు ఈ ప్రాంతాన్ని క్రీడలకు ఉపయోగిస్తారు ఈ దుర్వాసనతో వారు వాకింగ్, క్రీడలు ఆడే పరిస్థితి లేదు శ్రీ శ్రీనివాస కాలనీ అధ్యక్షులు పైళ్ల సుదర్శన్ రెడ్డి కమిటీ నాయకులు జిహెచ్ఎంసి అధికారులకు స్థానిక కార్పొరేటర్ కు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకునే అధికారే లేడు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బి ఆర్ ఎస్ నాయకులు మద్ది ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస కాలనీలో శుభ్రత పరిశుభ్రత పై జిహెచ్ఎంసి నిర్లక్ష్యం వహిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని, కాలనీ ప్రజలతో ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని డిమాండ్ చేశారు, అధికారులు స్పందించి ఇక్కడ చెత్త డంపింగ్ చేయకుండా చూడాలని తెలుపుతున్నారు కాలనీ ప్రజలు

# హైదరాబాద్‌పై వరుణ ప్రతాపం



హైదరాబాద్: భాగ్యనగరాన్ని వరుణుడు బెంబేలెత్తించాడు. హోరు వానతో నగరాన్ని అతలాకుతలం చేశాడు. సోమవారం సాయంత్రం 4 గంటలకు ఉరుములు మెరుపులతో మొదలైన మేఘగర్జన రాత్రి 10 గంటల వరకు కొనసాగింది. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాల్లోని బస్తీలు నీటమునిగాయి. పలు ప్రాంతాల్లో వరద ఉధృతికి రహదారుల పక్కన నిలిపిన వాహనాలు కొట్టుకుపోయాయి. ఓపెన్ నాలాలు, మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లాయి. ఫలితంగా రోడ్లన్నీ చెరువులను తలపించడంతో ట్రాఫిక్ పూర్తిగా అస్తవ్యస్తమైంది. గంటలకొద్దీ, కిలోమీటర్ల మేర ఎక్కడికక్కడ వాహనాలు స్తంభించిపోయాయి. విజయవాడ, వరంగల్, ముంబై, బెంగళూరు, కరీంనగర్ వెళ్లే మార్గాల్లో ఇళ్లకు, ఆఫీసులకు బయలుదేరిన వాహనదారులు ముందుకు కదల్లేక నానా అవస్థలు పడ్డారు. ప్రధానంగా అసెంబ్లీ నుంచి ఖైరతాబాద్, మెహిదీపట్నం నుంచి మాసాబ్ ట్యాంక్, ఎల్బీ నగర్ నుంచి మలక్‌పేట వరకు కేవలం కిలోమీటర్ ప్రయాణానికి గంటలకొద్దీ సమయం పట్టింది. రాత్రి 10 గంటల వరకు అత్యధికంగా బంజారాహిల్స్‌లో సుమారు 10.5 సెం.మీ. వర్షం కురవగా శ్రీనగర్ కాలనీలో 9.9 సెం.మీ., ఖైరతాబాద్‌లో 8.9 సెం.మీ. వర్షం కురిసింది. శ్రీనగర్, ఖైరతాబాద్, మైత్రివనం, యూసుఫ్‌గూడ, వనస్థలిపురం, హయత్‌నగర్, బహదూర్‌పురా ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఇక నగరు శివారు ప్రాంతాల్లోనూ వర్షం దంచికొట్టింది. తుర్కయంజాల్ మున్సిపల్ పరిధి ఇంజాపూర్%–%తొర్రూర్ మార్గంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు వరదలో చిక్కుకున్నారు. మున్సిపల్ సిబ్బంది అతికష్టం మీద వారిని కాపాడారు. వరదలో కొట్టుకుపోయిన కారు కొద్ది దూరంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెకు తగిలి ఆగిపోయింది. కుండపోత వర్షంతో రోడ్లన్నీ జలమయం కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి కాన్వాయ్ సైతం ట్రాఫిక్‌లో చిక్కుకొని నత్తనడకన ముందుకు సాగింది. సాయంత్రం 6:30 గంటలకు సీఎం సచివాలయం నుంచి జూబ్లీహిల్స్‌లోని తన ఇంటికి బయల్దేరగా ఖైరతాబాద్ ఫ్లై ఓవర్ మీదుగా వీవీ స్టాచ్యూ వద్దకు రాగానే ఖైరతాబాద్ కూడలిలో ట్రాఫిక్ స్తంభించింది. అక్కడి నుంచి ఖైరతాబాద్, కేసీపీ జంక్షన్, ఎర్రమంజిల్ తాజ్ కృష్ణా, వెంగళ్‌రావు పార్కు, ఎన్ఎఫ్‌సీఎల్ చౌరస్తా, పంజగుట్ట శ్మశానవాటిక, టీవీ 9 మీదుగా సాగర్ సొసైటీ, కేబీఆర్ పార్కు చౌరస్తా వరకు కాన్వాయ్ ముందుకు కదిలేందుకు చాలా సమయం పట్టింది. సరిగ్గా 7:25 గంటలకు సీఎం కాన్వాయ్ కేబీఆర్ పార్కు చౌరస్తాలో ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. కేబీఆర్ పార్కు చౌరస్తా నుంచి జూబ్లీహిల్స్ చౌరస్తాకు వెళ్లేందుకు 20 నిమిషాలు పట్టింది. జూబ్లీహిల్స్ చౌరస్తా నుంచి సీఎం ఇంటికి వెళ్లకుండా కేబుల్ బ్రిడ్జి మీదుగా మెడికవర్ ఆస్పత్రికి వెళ్లారు. సరిగ్గా 8 గంటలకు ఆయన మెడికవర్ ఆస్పత్రికి చేరుకున్నారు. వాస్తవానికి సచివాలయం నుంచి సీఎం నేరుగా తన ఇంటికి వెళ్లేందుకు 13 నిమిషాల సమయం పడుతుంది. కానీ సోమవారం సాయంత్రం ఆయన జూబ్లీహిల్స్ దాటడానికే గంటంపావు సమయం పట్టింది. అయితే తన కోసం వాహనదారులను ఇబ్బంది పెట్టొద్దని.. తాను ట్రాఫిక్‌లో ఇరుక్కున్నా పరవాలేదని పోలీసులను ఆదేశించిన సీఎం రేవంత్.. గంటన్నరపాటు స్తంభించిన ట్రాఫిక్‌లోనే మెల్లగా ముందుకు కదిలారు. వరంగల్, ములుగు, సిద్దిపేట జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో సోమవారం పిడుగులతో కూడిన భారీ వర్షం కురిసింది. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని చెల్పాక గ్రామంలో పొలం దున్నుతున్న రైతు ఊకే కృష్ణ (45) పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందగా మరో రైతు పూనెం చిట్టిబాబు గాయపడ్డాడు. అలాగే వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం చంద్రయ్యపల్లి గ్రామంలో పొలంలో మిరప నారు వేస్తుండగా వర్షం కురుస్తోందని చెట్టు కింద నిలబడిన మొద్దు రాకేష్ (25)పై పిడుగుపడటంతో మృతిచెందాడు. వరంగల్ నగరంలోని వరంగల్ అండర్‌బ్రిడ్జి, భవాని నగర్%–%వికాస్‌నగర్ కూడలి, అంబేడ్కర్ భవన్, హనుమకొండ జిల్లా బస్‌స్టేషన్ కూడలి, బస్‌స్టేషన్, కాకాజీ నగర్, హనుమకొండ, వరంగల్ చౌరస్తా ప్రాంతాల్లో వరదనీరు చేరడంతో వాహనదారులు అవస్థలుపడ్డారు. సిద్దిపేట జిల్లా కొండపాకలో 8.5 సెం.మీ. వర్షం కురవగా కొమురవెల్లి మండల కేంద్రంలో 7.2, సిద్దిపేట పట్టణంలో 7.15 సెం.మీ. వర్షం కురిసింది. జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ శాఖ కార్యాలయంపై పిడుగు పడటం సుమారు రూ. 10 లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు.



## తెలంగాణ ఉద్యమకారిణి నళిని బతికించండి

మిర్యాలగూడ వార్త మిర్రర్ , సెప్టెంబర్ 22:- ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం డిఎస్పీ ఉద్యోగానికి తృణప్రాయంగా రాజీనామా చేసి ఉద్యమంలో భాగస్వాములైన ఉమ్మడి నల్గొండ జిల్లా ముద్దుబిడ్డ, భువనగిరి నాటి డిఎస్పీ నళినిని బతికించుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ లు కోరారు. సోమవారం స్థానిక బీసీ భవన్ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం రాజీనామా చేసిన నళినీని పాలక పక్షాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన భయపడకుండా రాష్ట ఏర్పాటు ఉద్యమానికి మద్దతు పలికి ఉద్యమ ఉదృతికి పాటు పడ్డారని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడ్డాక నళిని ఇబ్బందులను ఎవరు గుర్తించలేదన్నారు. ఉద్యమకారులకు ఇబ్బందులుంటే అందరూ స్పందించాల న్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం విషమంగా ఉందని, నిద్రలేని రాత్రులు, నొప్పులతో అవస్థలు పడుతున్నారని తక్షణం ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకొని బతికించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒక ఉద్యమకారి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టా డుతున్నపుడూ స్పందించాల్సిన అవసరం ప్రభుత్వాలపై వుందన్నారు. సమా వేశంలో దాసరాజు జయరాజు, చేగొండి మురళీ, బసాని గిరి, వెంకన్న పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో సామాన్యులకు పండుగే.. పండుగ

శాలువాలు, టోపీలు, పెన్సిళ్లు, క్రేయాన్లు, పాస్టెల్లు, సుద్ద, రబ్బరు బ్యాండ్లు, ట్రైసైకిళ్లు, స్కూటర్లు, పెడల్ కార్లు, బొమ్మలు, ప్లేయింగ్ కార్డ్స్, చెస్ బోర్డు, క్యారమ్ బోర్డు, ఎడ్యుకేషనల్ టాయ్స్, పేపర్‌బోర్డ్, వ్యక్తిగత ఉపయోగం కోసం అన్ని మందులు, డయాగ్నస్టిక్ కిట్లు, రియాజెంట్లు, ఫీడింగ్ బాటిళ్లు, సర్జికల్ చేతి గ్లవుజులు, కాంటాక్ట్ లెన్సులు, టాల్కమ్ పౌడర్, ఫేస్ పౌడర్, సిమెంట్, జనపనార, వరి పొట్టు, జిప్సం, సిసల్, బాగస్సే, పత్తి కాండాలు, సిరామిక్ బిల్డింగ్ బ్రిక్స్, బ్లాక్స్, టైల్స్, తబలా, మృదంగం, వీణ, సితార్, ఫ్లూట్, షెహనాయ్, ఢోలక్, సైకిల్, డిష్ వాషర్, బైక్స్ (350cc వరకు), స్కూటర్లు, మోపెడ్‌లు, ఆటో, ఈ-రిక్షా,కార్లు (చిన్న ఇంకా మధ్య), విద్యుత్ వాహనాలు, అంబులెన్స్, బస్సులు, ట్రక్కులు, టైర్లు, ట్రాక్టర్ విడి భాగాలు, అగ్గిపుల్లలు ఇంకా కొన్ని ఇతర ఉన్నాయి. పాన్ మసాలా, అన్ని ఫ్లేవర్స్ లేదా స్వీట్ వాటర్, ఆల్కహాల్ లేని పానీయాలు, కార్బొనేటేడ్ పండ్ల పానీయాలు, కెఫిన్ ఉన్న పానీయాలు, మొక్కల ఆధారిత పాల పానీయాలు, ముడి పొగాకు, పొగాకు ఉన్న ఉత్పత్తులు, సిగార్లు, సిగరెట్లు పొగాకు/నికోటిన్ ఉత్పత్తులు, బొగ్గు, బ్రికెట్లు, బొగ్గుతో తయారైన ఘన ఇంధనాలు, లిగ్నైట్, మెంథాల్ ఉత్పన్నాలు, బైక్స్ (350cc పైన), SUVలు, లగ్జరీ కార్లు, రివాల్వర్లు ఇంకా పిస్టల్స్, ప్రైవేట్ జెట్‌లు, వ్యాపార విమానాలు, హెలికాప్టర్లు, షిప్స్ ఉన్నాయి.

## నళినికి మద్దతుగా నిలిచిన బిజెపి బృందం

ఇతర సీనియర్ నాయకులు ఉన్నారు.ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మీడియాతో మాట్లాడుతూనళిని తెలంగాణ ఉద్యమ సమయంలో పోలీస్ ఫోర్స్‌లో ఉన్నప్పటికీ జై తెలంగాణ నినాదంతో ఉద్యమానికి మద్దతు ఇచ్చి రాజీనామా చేశారన్నరు.నళిని రాజీనామా తర్వాత డిపార్ట్‌మెంట్ సస్పెండ్ చేసింది, కానీ ఇప్పటి వరకు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ విడుదల చేయలేదు.గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నళిని గారిని ఇబ్బందులకు గురిచేసింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినప్పటికీ, బెనిఫిట్స్ ఇంకా రిలీజ్ చేయలేదు.నళిని గారు 16 పేజీలలో రిపోర్ట్ సబ్మిట్ చేసి పరిస్థితులను వివరించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఇతర కారణాలు చెబుతూ బెనిఫిట్స్ విడుదల చేయడం లేదు. ఫలితంగా నళిని గారు మానసిక వేదనకు గురయ్యారు. ఆరోగ్యం క్షీణించింది.ఇటువంటి పరిస్థితుల్లో నళిని కి మద్దతుగా నిలుస్తూ... బిజెపి బృందం ఆమెను పరామర్శించడం జరిగింది. నళిని గారు రిటైర్మెంట్ వేతనం, ఇతర అధికారిక ప్రయోజనాలను సమాజ సేవ కోసం వినియోగిస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రిటైర్మెంట్ ప్రయోజనాలను విడుదల చేసి, ఆమెను మానసిక వేదన నుండి బయటకు తీసుకోవాలి.ఒకవేళ ప్రధాని నరేంద్ర మోదీ అపాయింట్‌మెంట్ కోరితే, ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం కలిసేలా ప్రయత్నిస్తా నన్నారు.

## సీబీఐకి ఫోన్ ట్యాపింగ్ కేసు

సేకరించింది సిట్. సీబీఐ రంగంలోకి దిగితే వేగంగా దర్యాప్తు జరగడం ఖాయమని అధికారులు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిట్ విచారణ చేయడంతో అధికారులు సహకరించలేదని, అదే సీబీఐ అయితే కచ్చితంగా ఈ కేసు కొలిక్కి వస్తుందని అంటున్నారు. దీనిపై ఈ వారం లేకుంటే వచ్చేవారంలో ప్రభుత్వ నిర్ణయం తీసుకునే అవకాశమున్నట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అదే జరిగితే అప్పటి ప్రభుత్వ పెద్దలకు కష్టాలు తప్పవని అంటున్నారు. ఇందుకు కారణాలు లేకపోలేదు. ఈ వ్యవహారంలో జడ్జిలు, రాజకీయ నేతలు, జర్నలిస్టులు, వ్యాపారవేత్తల ఫోన్లు ట్యాప్ అయ్యాయి. చాలామంది సిట్ ముందుకు వచ్చి చెప్పాల్సినవన్నీ చెప్పారు. ఇప్పుడు ఏం చేసినా రాష్ట్ర ప్రభుత్వం కావాలని చేస్తోందని బీఆర్ఎస్ నేతలు ఓపెన్ గా చెబుతున్నారు. అదే సీబీఐకి అప్పగిస్తే ఏ సమస్యా ఉండదని కొందరు అధికారుల మాట.. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కాళేశ్వరం మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసుని సీబీఐకి అప్పగించవచ్చని అంటున్నారు. అదే జరిగితే తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు చోటు చేసుకోవడం ఖాయం. ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి ఇస్తారనే విషయం తెలియగానే బీఆర్ఎస్ నేతలు అలర్ట్ అయ్యారు. దీనిపై నేతలు అంతర్గతంగా చర్చించుకోవడం మొదలైంది. ఈ కేసులో సీబీఐ దిగితే పార్టీ పనైపోయినట్టేనని అంటున్నారు.



# నాగారం భూములపై నివేదిక ఇవ్వండి

### ధిక్కరణ కేసులో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు హైకోర్టు ఆదేశం

### మరో ధిక్కరణ కేసులో ఐఏఎస్, ఐపీఎస్‌లకు నోటీసులు

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలోని గైరాన్ సర్కారీ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఆదేశించినా.. ఉత్తర్వులను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని జూన్‌లో తాము ఆదేశించినా.. ఇప్పటివరకు ఎందుకు సమర్పించలేదని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను ప్రశ్నించింది. తదుపరి విచారణను అక్టోబర్ 10వ తేదీకి వాయిదా వేస్తూ.. ఆలోగా నివేదిక అందజేయాలని తేల్చిచెప్పింది. నిర్మాణాలు కొనసాగించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన మరో ధిక్కరణ పిటిషన్‌లో ప్రతివాదులైన ఐఏఎస్, ఐపీఎస్‌లు, ఇతరులకు నోటీసులు జారీ చేసింది. నాగారం గ్రామంలోని సర్వే నంబర్ 181, 182, 194, 195లోని గైరాన్ భూములను కొందరు ఐఏఎస్, ఐపీఎస్‌లు, వారి బంధువులు అక్రమంగా కొనుగోలు చేశారని గతంలో బిర్లా మల్లేశ్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఆ భూములను విక్రయించడం, బదిలీ చేయడం, నిర్మాణాలు చేపట్టడం సహా ఎలాంటి మార్పులు చేయవద్దని ప్రతివాదులకు తేల్చిచెప్పడం తెలిసిందే. న్యాయస్థానం ఉత్తర్వులున్నా వివాదాస్పద భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని మల్లేశ్ హైకోర్టులో ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. జూన్‌లో ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు.. రెండు వారాల్లో పిటిషనర్ లేవనెత్తిన అంశాలకు సమాధానమిస్తూ నివేదిక అందజేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అయినా ఇప్పటివరకు కలెక్టర్ నివేదిక దాఖలు చేయలేదంటూ మహేశ్ మరో ధిక్కరణ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ కె.లక్ష్మణ్ సోమవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. కోర్టు రెండు వారాలు గడువు ఇచ్చి దాదాపు మూడు నెలలు కావస్తున్నా కలెక్టర్ ఇప్పటివరకు నివేదిక అందజేయలేదన్నారు. ఇది న్యాయస్థానం ఉత్తర్వుల ధిక్కరణే అవుతుందని చెప్పారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. అక్టోబర్ 10లోగా నివేదిక దాఖలు చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. తొలి ధిక్కరణ పిటిషన్‌లో ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ.. విచారణ వాయిదా వేశారు.

# డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలి....

### వంటావార్పుతో డబల్ బెడ్రూమ్స్ ముందు నిరసన...



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి.... నల్గొండ పట్టణంలో లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సాధన పోరాట కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ లు డిమాండ్ చేశారు. సోమవారం డబుల్ బెడ్ రూమ్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది నెలలుగా లాటరీ ద్వారా ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని అనేక రూపాలలో ఆందోళన చేసిన అధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు మౌలిక వసతులు కల్పన పేరుతో నిధులు కేటాయించి చేస్తున్న పనులు నత్తనడకన నడుస్తున్నాయని అన్నారు మరి కొద్ది రోజుల్లో ఎన్నికల కోడ్ రానున్నందున తక్షణమే ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం అధికారికంగా సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం నిర్వహించినప్పుడే లబ్ధిదారులంతా వారితో కలిసి గృహప్రవేశాలు చేస్తారని ముందుగా ఇండ్లు కేటాయించి ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు వెంటనే అధికారులు స్పందించాలని లేనియెడల ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చేంతవరకు నిరవధికంగా వంటావార్పు చేసుకుని అక్కడే ధర్నాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని నివారించడం కోసం వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, నల్గొండ తహసిల్దార్ మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్, పోలీస్ బలగాలు ప్రయత్నం చేసిన నిరసన కొనసాగించడం జరిగింది ఈ నిరసన నిరవధికంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధనా కమిటీ కో కన్వీనర్ గంజి నాగరాజు కమిటీ సభ్యులు సిరాజుద్దీన్ విశాలాక్షి ప్రశాంతి, గిరిజ, గంజి రాజేష్ విజయలక్ష్మి, అనురాధ, జహంగీర్ రవి సుల్తాన్ ఇలియాస్ వెంకటమ్మ రజిని యాదమ్మ తదితరులు పాల్గొన్నారు

# అరెస్టులు కాదు, ముందు మా సమస్యను పరిష్కరించండి

**సోయం బాబురావు , తెల్లం వెంకటరావు లను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి**

**లంబాడి హక్కుల పోరాట సమితి, గిరిజన విద్యార్థి సంఘాల డిమాండ్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

లంబాడి హక్కుల పోరాట సమితి మరియు గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు నిరసన ధర్నా – వినతిపత్రం సమర్పణ కార్యక్రమం, లో భాగంగా లంబాడి హక్కుల పోరాట సమితి మరియు గిరిజన విద్యార్థి సంఘ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం తీవ్రంగా ఖండించారు గిరిజన తెగల మధ్య చిచ్చురేపుతూ ఎస్టీ జాబితా నుండి లంబాడలను తొలగించాలని,మోసపూరిత, కుట్రపన్నుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సోయం బాబురావు మాజీ ఎంపీ తెల్ల వెంకటరావు ఎమ్మెల్యే సుప్రీంకోర్టులో పిటిషన్ వేసినందుకు తీవ్రంగా వ్యతిరేకిస్తూ,సోయం బాబురావు,తెల్లం వెంకట్రావు లను వెంటనే కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని, లంబాడీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న నాయకులను, పార్టీలను ఉపేక్షించేది లేదని హెచ్చరిస్తూ, లంబాడీలపై జరుగుతున్న కుట్రలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అడ్డుకోవాలని,గిరిజన తెగల మధ్య చిచ్చురేపుతున్న వ్యక్తులను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు 22వ తేదీన గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఇంటి ముందు నిరసన ధర్నా – వినతిపత్రం సమర్పణ కార్యక్రమం నిర్వహణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వెంబడి సమితి గిరిజన విద్యార్థి సంఘం నాయకులను అరెస్టు చేయడం ఇది సబబు కాదు వెంటనే ఆదివాసులను మరియు లంబాడి సోదరులను పిలిచి అట్టి సమస్యను పరిష్కరించాలని భవిష్యత్తులో ఇది మరో ఉద్యమంలో మారబోతుంది భవిష్యత్తులో ఏం జరిగినా ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలి, కావున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లంబాడా నాయకులు, ఉద్యోగులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,మహిళలు యావత్తు బంజారా ప్రజలు దీన్ని తీవ్రంగా ఖండించాలి అని తెలియజేశారు ఇట్టి సమస్యను పరిష్కరించుకుంటే భవిష్యత్తులో రాష్ట్రంలోని బంజారా అందరిని హైదరాబాద్ రాజధానిలో భారీ లక్షల మందితో ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తాం అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు భూక్యా మోహన్ నాయక్ జిల్లా %బాన్సూబా% యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ దీరవత్ రమేష్ నాయక్ గూగులోత్ నరేందర్ నాయక్ మండల నాయకులు మండల అధ్యక్షుడు మాలోతు రమేష్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లావురి తిరుపతి నాయక్ ప్రధాన కార్యదర్శి గూగులోత్ చిన్న నాయక్ బానోత్ శ్రీకాంత్ నాయక్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ దీరవత్ నవీన్ నాయక్ మండల ఉపఅధ్యక్షుడు లావూరి సుమన్ నాయక్ భూక్యా శ్రీకాంత్ నాయక్ మలోత్ రాజేష్ నాయక్ భూక్యా క్రిష్ణ మహేందర్ నాయక్ పాల్గొన్నారు

# శిల్పారామం లో బతుకమ్మ, మరియు దసరా ఉత్సవాలు....





మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో నవరాత్రి, బతుకమ్మ, మరియు దసరా ఉత్సవాలు మరియు సారీస్ అఫ్ ఇండియా మేళాను నిర్వహిస్తున్నారు. పోచంపల్లి, నారాయణపేట, గద్వాల్, ఉప్పాడ, పటోళ్ల, కోట, తస్సార్, జాంధానీ, భాగల్పూరి, ఉప్పాడ, మొదలైన రకాల చీరలు మహిళలకోసం ఏర్పాటుచేశారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి ఆడుకున్నారు. ఈరోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా లలిత పాటలు, మరియు లలిత నవరూపిణి నృత్య రూపకం ఏర్పాటు చేసారు. శ్రీమతి చంద్రబాల మరియు శ్రీమతి ఫణిబాల శిష్య బృందం "అంబ కృతులను " ఆలపించారు. మ్రిదంగం పై శ్రీ వెంకటేష్ సహకరించారు. శ్రీమతి సుందరి రవిచంద్ర శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో "దేవి నవరూపిణి " నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. నివేదిత, వైష్ణవి, వరుని, హంసిని, కావ్య, భార్గవి శ్రేయ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిచే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### ::: ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 22 : జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలల మీద చర్యలు తీసుకోవాలని ఏబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవులను సెప్టెంబర్ 21 నుండి అధికారికంగా ప్రకటిస్తే విద్యార్థులను మానసిక ఇబ్బందులు పెట్టే విధంగా ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘించి ప్రైవేట్ కార్పొరేట్ (శ్రీ చైతన్య నారాయణ, మానస,ఆల్ ఫోర్స్) తదితర పాఠశాలలో తరగతులు నడిపిస్తూ విద్యార్థులను, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇష్టానుసారంగా ప్రైవేట్ పాఠశాలలు నడుస్తూ ఉన్నప్పటికీ మండల,జిల్లా విద్యాధికారులు కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రైవేటు యాజమాన్యాల ఇష్ట రాజ్యంగా పాఠశాలలను నడిపిస్తున్న విద్యాధికారులే వారికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రైవేట్ పాఠశాలలకు వర్తించమని స్వయంగా యాజమాన్యాల అధికారులకు ఇవ్వాల్సిన ముడుపులు ఇచ్చామని ధైర్యంగా పాఠశాలలను ఉదయం 8 గంటల నుండి రాత్రి 8:30 9 గంటల వరకు నడిపిస్తూ విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నడిచే పాఠశాలలపై తప్పకుండా చర్యలు తీసుకునేంత వరకు ఏబీవీపీ కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు. ఇకనైనా అధికారులు మొద్దు నిద్ర వీడి విద్యార్థుల భవిష్యత్తు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# మెడికల్ విద్యార్థిని చదువుకు అండగా నిలిచిన ఉప్పల ట్రస్ట్

**- తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

కల్వకుర్తి సెప్టెంబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలంలోని నుచ్చుగుంట తండాకు చెందిన గిరిజన (లంబాడ) ఆడబిడ్డ వర్త్యావత్ యశస్విని నాయక్ ఎంబిబిఎస్ మెడికల్ ఫలితాల్లో సీటును సాధించడం పట్ల బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హర్షం వ్యక్తం చేసి గిరిపుత్రికలైన ఆడపిల్లలు ఉన్నత విద్యలో రాణించడం సంతోషమని కల్వకుర్తి నియోజకవర్గంలో యశస్విని ఆదర్శంగా తీసుకొని ఆడపిల్లలు ఉన్నత ఉద్యోగంలో రాణించాలని కోరుతూ తన చదువుకు రూ " 15,000 వేల ఆర్థిక సహాయాన్ని ఉప్పల వెంకటేష్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, సిద్ధమోని రమేష్ గౌడ్,రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ పునర్వైభవం కోసం నూతన కమిటీ నియామకం కోసం కసరత్తు..

మాదాపూర్ వార్త మిర్రర్ :మాదాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న ఆదిత్య నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్ కృష్ణ కాలనీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న బీ ఆర్ ఎస్ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్. డివిజన్ పరిధిలో ని వివిధ విభాగాల్లో కమిటీలు వేయటానికి నాయకుల నుండి సలహాలు, అభిప్రాయాలు తెలుసుకోవడం జరిగింది. వారి అభిప్రాయాలు, సలహాలు మేరకు కమిటీలు ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భిక్షపతి ముదిరాజ్, లక్ష్మణ్, వెంకటేశ్వర రావు, బాబూమియా, మియాన్,ఇమ్రాన్, సలీమ్, గౌస్, రావూఫ్, సయ్యాద్ ఇమ్రాన్, మోయిన్, రామకృష్ణ, నరసింహ, సుధాకర్, చిన్నా, అర్వింద్, రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ భవన్లో బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు , జి హెచ్ ఎం సి కార్పొరేటర్లు డివిజన్,సీనియర్ నాయకుల సమావేశంలో పాల్గొన్న మాదాపూర్ డివిజన్ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. పార్టీ పటిష్టత కోసం వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకుని పార్టీ పూర్వవైభవం కోసం కృషి చేస్తాం అని తెలిపారు.



## ప్రగతి ఎన్‌క్లేవ్‌లోని నీలిమ హైట్స్‌లో బతుకమ్మ సంబరాలు...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ ప్రగతి ఎన్‌క్లేవ్‌లోని నీలిమ హైట్స్‌లో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకాయి. ప్రతి మహిళా ప్రత్యేక వస్త్రధారణలో ఆకట్టుకున్నారు. ప్రత్యేకించి, తెలంగాణ, ఆంధ్ర అనే భేదభావం లేకుండా, ఇది అందరి పండుగ అనే విధంగా ఆటపాటలతో బతుకమ్మ తొలి రోజును ఎంతో వైభవంగా జరుపుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఈ బతుకమ్మ పండుగ అందరి జీవితాల్లో ఆనందం, ఐక్యం, సంపద నింపాలని నీలిమ హైట్స్ నివాసితులు ఘనంగా కోరుకున్నారు.



## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలసి ప్రసాదం ను అందించిన ఉదయ్ కిరణ్..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ,యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు యలమంచి ఉదయ్ కిరణ్ ,కేవీ రావు, రెవిన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అత్యంత భక్తి , మర్యాద పూర్వకంగా, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదం వెంకటేశ్వర స్వామివారి దివ్య ఫోటోను కె.వి.రావు, యలమంచి ఉదయ్ కిరణ్ లు కలసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ రెడ్డి లకు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని యలమంచి ఉదయ్ కిరణ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.



## దీప్తిశ్రీనగర్ లో వ్యర్థాలను తొలగించి, కాలనీ రోడ్డులను పరిశుభ్రంగా ఉంచండి..

### జిహెచ్ఎంసి అధికారులను కోరిన కాలనీవాసులు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : దీప్తిశ్రీనగర్

కాలనీలో పార్క్ రోడ్డు లో ప్రతి అదివారం,కూరగాయల మార్కెట్ జరుగుతుంది కూరగాయల మార్కెట్ నిర్వహించిన తర్వాత కూరగాయల అమ్మేవారు మిగిలిన, కుళ్ళి పోయిన కూరగాయలను, వ్యర్థాలను అలాగే రోడ్డుపైన ఇష్టం వచ్చినట్టు పడే సివెళ్తారు తర్వాత జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులు కూరగాయల వ్యర్థాలను తొలగించడం లేదు, ఈ విధంగా ఆ వ్యర్థాలు కుళ్ళిపోయి కాలనీవాసులకు రోడ్డుపైన నడిచే పాదాచారులకు వ్యర్థాల వల్ల వచ్చిన దుర్వాసన పీల్చుకోవడం వల్ల కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారు. అలాగే ఆ రోడ్డుపై మార్కెట్ నిర్వహించడం వల్ల ఇప్పుడు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి వాహనదారులకు ఎంతో ఇబ్బందికరంగా మారింది. వాతావరణ కాలుష్యం, తో పదార్థాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు. ఈ నేపథ్యంలో ప్రజలు కాలనీ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తరపున ప్రజా ప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులను కాలనీవాసులు కోరడం జరిగింది.

## తెలంగాణ సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో జరగబోయే బతుకమ్మ ఉత్సవాలనే విజయవంతం చేద్దాం

### తెలంగాణ రాష్ట్ర సగర సంఘం సోషల్ మీడియా ఇన్చార్జి లావణ్య శ్రీరామ్ సగర



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిహైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఈనెల 24 వ తేదీన సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఉత్సవాలు విజయవంతం చేయాలని తెలిపారు తెలంగాణ సగర సంఘం సోషల్ మీడియా ఇన్చార్జి లావణ్య శ్రీరామ్ సగర రాష్ట్ర మహిళా సగర సంఘం పిలుపు మేరకు ప్రతి గ్రామాలలో అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,కోశాధికారులు తోపాటు కీలక బాధ్యతలో ఉన్న మరియు సంఘం గురించి ఆలోచించే పెద్దలు అందరూ కూడా తమ తమ గ్రామాలలో మహిళలకు ఈ కార్యక్రమం కోసం తెలియజేస్తూ ఇంటింటికి ఈ యొక్క సందేశాన్ని చేరవేసి పెద్ద సంఖ్యలు ఈ కార్యక్రమానికి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు లావణ్య శ్రీరామ్ సగర



## ప్రభుత్వం మారే వరకు అరెస్టులు ఆగవా..?

### - మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్

కల్వకుర్తి కడ్తాల్ సెప్టెంబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి:-రేవంత్ సర్కార్ మారేంత వరకు అరెస్టుల పర్వం ఆగదాని ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రావడం కోసం 420 హామీలను ఇచ్చి అవి నెరవేర్చకపోవడం ప్రజలు ప్రశ్నిస్తుంటే వారి పై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. గిరిజన జాతి పై కేవలం సర్కార్ కక్ష కట్టిందని ఫైరయ్యారు.ఎస్టీ జాబితాలో అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉన్న వారందరి మధ్య చిచ్చు పెట్టి పాలన పై దృష్టి పెట్టకుండా ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. గిరిజన సంఘాలు సోమవారం సీఎం ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని తలపిచ్చగా రాష్ట్ర ఎల్ హెచ్ పి ఎస్ ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ ను కడ్తాల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ గిరిజనులతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో రానున్న స్థానిక ఎన్నికల్లో అర్థమవుతుందని తెలిపారు. గిరిజనులతో పెట్టుకున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ మట్టిలో కొట్టుకపోవడం ఖాయమని జోష్యం చెప్పారు. కార్యక్రమంలో సుమన్ రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 22

జగిత్యాల జిల్లా రాయికల్ మండల%శీ% ఆలూరు లో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడాన్ని హర్షిస్తూ ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రధాని మోదీ పేద, బడుగు, బలహీన, మధ్యతరగతి వర్గాలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఎలక్ట్రానిక్ వస్తువులు, నిత్యవసరాలు, బీమా, వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు వంటి వాటిపై జీఎస్టీ తగ్గించడం హర్షించదగ్గ పరిణామమని తెలిపారు. ఈ కార్యక్రమం లో భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు మెక్కొండ రాంరెడ్డి, బీజేపీ నాయకులు నల్లాల శేఖర్, పెకుడ మహేష్, నరేష్, ఆకుల లక్ష్మి నారాయణ, ఎలిపేద్ది నానీ, తిరుపతి రెడ్డి, లక్కం రాజు,అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తా..బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 :

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నిన్న కురిసినటువంటి భారీ వర్షాల వలన శ్రీ సాయి కాలనీలో నీరు బాగా చేరుకున్నాయి సమాచారాన్ని తెలుసుకొని కాలనీలో పర్యటించిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఇటీవల కురిసిన అటువంటి వర్షాల వలన డ్రైనేజీ సమస్యలు వచ్చాయని వాటికి శాశ్వత పరిష్కారం చూపుతామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమాచారాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి జెసిబిని కాలనీలోకి పంపడం జరిగింది.దీనికి సహకరించిన మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కి, మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి కి మునిసిపల్ కమిషనర్ సరస్వతి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి మధుసూదన్ రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలతోనే సమాజం మార్పు

### కన్నెకంటి రంగయ్య ధన్యజీవి

### అమరుల ఆశయాలను సాధించాలి: సంస్మరణ సభలో రంగారెడ్డి





మిర్యాలగూడ సెప్టెంబర్ 22:-( వార్త మిర్రర్)పోరాటాలతోనే సమాజం మార్పు జరుగుతుందని, పోరాటాలు సాగించే కమ్యూనిస్టు పార్టీలకే భవిష్యత్తు ఉందని, ఆ పార్టీలు సమాజానికి ప్రత్యామ్నాయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని యాద్గారుపల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కన్నెకంటి రంగయ్య సంస్మరణ సభలో ముందుగా రంగయ్య చిత్రపటానికి పూలమాలు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగయ్య చేసిన పోరాటాలు త్యాగాలను నేటి కార్యకర్తలు గుర్తుచేసుకొని భవిష్యత్తు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. పేదరికంలో చిన్ననాటి నుండి చనిపోయే వరకు ఎర్రజెండా నీడలో అనేక ఉద్యమాలు పోరాటాలు సాగించారని గుర్తు చేశారు. ఆదర్శ కమ్యూనిస్టుగా రంగయ్య నిలిచారన్నారు. గ్రామ పంచాయతీ తొలి సర్పంచిగా, మండల తొలి ఎంపీపీగా అనేక సేవలు అందించారని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, మండల కార్యదర్శి ఎం.రవినాయక్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు గాయం ఉపేందర్రెడ్డి జిల్లా నాయకులు చౌగాని సీతారాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, రేమిడాల పరశురాములు, వినోద్ నాయక్, వాడపల్లి రమేష్ నాయకులు గోవర్ధన, అరుణ, శాఖ కార్యదర్శి కన్నెకంటి రామకృష్ణ, వస్కుల సూర్యం పాల్గొన్నారు.

### రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డిలపై

## కీసర భూవివాదంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా చేస్తున్న తప్పుడు వార్తలను ఖండిస్తున్నాం




ఎల్. బి నగర్ డిసిపి కి ఫిర్యాదు చేసినజక్కిడి శివ చరణ్ రెడ్డి ఎల్బీనగర్ 22 సెప్టెంబర్: మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీసరలో ఓ భూ సమస్యకు సంబంధించి బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కావాలనే ఉద్దేశ పూర్వకంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ల పై తప్పుడు వార్తలు సృష్టిస్తున్న బి ఆర్ ఎస్ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వార్తలను యువజన కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ఖండించారు. బి ఆర్ ఎస్ పార్టీ తప్పుడు ప్రసారాలను పూర్తిగా ఖండించిన జక్కిడి శివ చరణ్ రెడ్డి రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఎల్బీనగర్ డిసిపికి సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని చూసి ఓర్వలేని బి ఆర్ ఎస్ సోషల్ మీడియా బృందం మా ప్రభుత్వంపై, మాపై తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కీసరలోని భూ సమస్యకు తమకు ఎటువంటి సంబంధం లేదని, బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా బృందం కావాలనే ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్తలను సృష్టిస్తూతమ పరువుకు భంగం కలిగిస్తున్నారని మండి పడ్డారు. ఇలాంటి నకిలీ వార్తలు వ్యాప్తి చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి తప్పుడు వార్తలను నమ్మకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఐద్వా, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, యుటీఎఫ్ ఆధ్వర్యంలో బతుకమ్మ



మిర్యాలగూడ సెప్టెంబర్ 22:-( వార్త మిర్రర్) ఎస్ఎఫ్ఐ, ఐద్వా, డివైఎఫ్ఐ, టీఎస్ యుటీఎఫ్ మిర్యాలగూడ డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర నాయకులు నాగమణి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.రవినాయక్ ఐద్వా జిల్లా అధ్యక్షులు పోలబోయిన వరలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆడ బిడ్డలు జరుపుకునే బతుకమ్మ పండగన్నారు ఆటపాటలతో అందరు కలిసి స్నేహభావంతో కష్టసుఖాలను పంచుకుంటూ చుట్టుముట్టి పూలతో బతుకమ్మను పేర్చి రెండు చేతులను కలిపి చప్పట్ల రూపంలో జరుపుకునే పండుగ బతుకమ్మ సమాజంలో నేటికి ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన మహిళకు రక్షణకు లేదు నేటికి రెండో తరగతి పౌరులుగా చూస్తున్నారు. రోజురోజుకీ దేశం, రాష్ట్రంలో అత్యాచారాలను పెరిగిపోతున్నాయని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలంమయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం బేటి బచావో బేటి పడావో అని చెప్పిన దేశంలో మహిళా నిష్పత్తి తగ్గుతుందన్నారు. పెరగడానికి విద్య వైద్యం వీటన్నింటి పైన కృషి చెయ్యాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారెంటీలో మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదన్నారు. ప్రతి మహిళకు 2500, గ్యాస్ సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. విద్యార్థినులకు పాఠశాలలో కళాశాలలో మెడికల్ కిట్స్, వైద్య క్యాంపులు జరపాలన్నారు.కార్యక్రమంలో ఐద్వా టౌన్ కార్యదర్శి అరుణ, వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన్ ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు శీను, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదానాయక్ డివైఎఫ్ఐ టౌన్ కార్యదర్శి వదూధ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జగన్, వీరన్న, నుమాన్, ప్రసన్న, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు సూర్య నాయక్, ఐద్వా పట్టణ నాయకులు ఊర్మిళ నిర్మల రోషమ్మ జ్యోతి ఎస్ఎఫ్ఐ నాయకులు అఖిల్ బన్నీ ప్రవీణ్ శంకర్ కోటేష్ పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు ప్రముఖుల ప్రశంసలు





మిర్యాలగూడ సెప్టెంబర్ 22:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ని పలువురు సామాజిక కార్యకర్తలు, వృత్తి నిపుణులు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్, తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ దాసరి శశాంకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు యువరాణి, చార్టెడ్ అకౌంటెంట్ రఫీ, సాఫ్ట్వేర్ ఉద్యోగి దయామణి, సామాజిక సంస్కర్తలు వహీద్, జ్యోతి, గుత్తా జ్యోష్ణ, కృష్ణచంద్, గ్రేస్ అలాగే బిఎల్ఆర్ బ్రదర్ దాసరి భీమేష్ పాల్గొన్నారు.ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నారని ముఖ్యంగా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ నిధికి 2 కోట్లు సిఎం రిలీఫ్ ఫండ్ కి ఇవ్వడం రైతాంగానికి పెద్ద ఊరట కలిగించే నిర్ణయమన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన తీసుకుంటున్న ప్రాధాన్యత చర్యలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు.సామాజిక సేవలో ముందున్న నాయకులు బిఎల్ఆర్ అని విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎమ్మెల్యే బిఎల్ఆర్ చూపుతున్న కృషి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజలకు ఎప్పుడూ అండగా నిలుస్తూ, సమస్యలు పరిష్కరించడంలో ముందుండే నాయకుడిగా ఆయన పేరుపొందారని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ రైతు బలంగా ఉంటేనే సమాజం బలంగా ఉంటుందన్నారు. రైతాంగం అభివృద్ధి కోసం, మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని, ప్రజలే నా బలం, వారి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ ని సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



## తెలంగాణ భవన్ లో కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలసిన మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్

మాదాపూర్ వార్త మిర్రర్ : తెలంగాణ భవన్ లో బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు ను జీ ఎచ్ ఎమ్ సీ కార్పొరేటర్లు మరియు డివిజన్,సీనియర్ నాయకుల తో సమావేశంలో పాల్గొన్న మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్.



## మానవత్వం చాటుకున్న మహిళా అధ్యక్షురాలు కందుల సమతా ప్రకాష్

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 :మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కందుల సమతా ప్రకాష్ మానవత్వం చాటుకున్నారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అమీర్‌పేట్ గ్రామం కల్వకోల్ మైసమ్మ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన మహేశ్వరం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కందుల సమతా ప్రకాష్ వారితో పాటు మహిళ నాయకులు వారి కుటుంబ సభ్యులకు మనోధర్యము ఇచ్చారు వీరి వెంట మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ వారి కుటుంబ సభ్యులకు తదితరులు ఉన్నారు



## నియోజకవర్గ అభివృద్ధి పై సీఎంతో చర్చించిన ఎమ్మెల్యే

కల్వకుర్తి సెప్టెంబర్ 22 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి పై సీఎంతో చర్చించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైద రాబాద్ లోని సీఎం నివాసంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వ కుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సీఎం ని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎంకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కల్వకుర్తి పట్టణం అభివృద్ధి కార్యక్రమాల గురించి బృంగి ఆనంద్ కుమార్ సీఎం దృష్టికి తీసుకువెళ్లారు.ప్రస్తుత రాజకీయ పరిణామాల పై చర్చించి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పట్టణ అభివృద్ధి పై సానుకూలంగా స్పదించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, నాయకులు సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన మరియు రేవంత్ అన్నా కా సహారా మిస్కినో కే లియే పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### ::: పీ ఏ సీ చైర్మన్ ఆరేకపూడి గాంధీ...



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : తెలంగాణ మైనారిటీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప కానుక ఇచ్చారు అని, తెలంగాణ మైనారిటీల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక అడుగు వేసింది అని ,1. ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన 2. రేవంత్ అన్నా కా సహారా మిస్కినో కే లియే రెండు సరికొత్త పథకాలను ప్రారంభించింది అని .అర్హులైన లబ్ధిదారులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియజేశారు. ఈ సందర్భంగా పీ ఏ సీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణ మైనారిటీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప కానుక ఇచ్చారు అని, తెలంగాణ మైనారిటీల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక అడుగు వేసింది అని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. 1. ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన పథకం కింద వితంతువులు, విడాకులు పొందినవారు, అనాథలు, అవివాహిత మహిళలకు రూ. 50,000/- ఆర్థిక సహాయం అందించబడుతుంది.రెండోది రేవంత్ అన్నా కా సహారా మిస్కినో కే లియే పథకం కింద ఫఖీ ర్,దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాలు అందించబడును.రెండు పథకాల కింద ప్రయోజనాలను పొందడానికి %ు+హదీవీమీ% వెబ్ సైట్ tgobmms.cgg.gov.in లో ఆన్‌లైన్ లో అప్లై చేసుకోవాలనిఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ప్రారంభ తేదీ: 19.09.2025ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ముగింపు తేదీ: 06.10.2025 అర్ధరాత్రి వరకు ఉండును అని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.మోపెడ్‌లు / సైకిళ్ళు / ఇ-సైకిళ్ల రూపంలో ఒకేసారి ఆర్థిక సహాయం మంజూరు చేయడానికి అర్హత ప్రమాణాలు:1. దరఖాస్తుదారుడు ఫఖీర్ / దుదేకుల / దుర్బల ముస్లిం సమాజానికి చెందినవాడు అయి ఉండాలి. 2. చిరునామా రుజువుగా దరఖాస్తుదారుడి ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డ్ / ఆహార భద్రతా కార్డు (తప్పనిసరి) జతపరచాలి. 3. దరఖాస్తుదారుడి వయోపరిమితి 21 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి.(ఓటరు ఐడి / వయస్సు రుజువుగా ఆధార్ కార్డు) తప్పనిసరి4. మోపెడ్‌లు / సైకిళ్ళు / ఇ-సైకిళ్ల రూపంలో ఒకేసారి మంజూరుఒక కుటుంబం / ఇంటి యజమానికి ఇవ్వబడుతుంది. 5. గత 5 సంవత్సరాలుగా %ు+వీఖీజ% నుండి ఆర్థిక సహాయం పొందనందుకు దరఖాస్తుదారుడి స్వీయ ప్రకటన. 6. ఎంపిక ప్రక్రియను జిల్లా స్థాయి పర్యవేక్షణకమిటీ / జిల్లా స్థాయి స్క్రీనింగ్ మరియు ఎంపిక కమిటీ బీ వీ నేతృత్వంలోని జిల్లా కలెక్టర్. .7. సంబంధిత జిల్లాలో నమోదైన సంబంధిత సంఘం ద్వారా వ్యక్తి గుర్తింపు. 8. ఆర్థిక సహాయం మోపెడ్‌లు / సైకిళ్లు / ఇ-సైకిళ్ల రూపంలో%బ% ఒకేసారి గ్రాంట్‌గా విడుదల చేయబడుతుంది. 9. నకిలీలు లేవని నిర్ధారించుకోవడం డి డి ఎమ్ డబల్యు ఓ ల బాధ్యత. అన్ని అన్నారు.



## శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని దర్శించుకున్న మాజీ మేయర్

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 : మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బాలాపూర్ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని మొదటి పూజకు హాజరై దర్శించుకున్న మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి వారి వెంట మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర జైహింద్, నాయకులు టేకుల శశిధర్ రెడ్డి, వంగేటి కొండల్ రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, తూళ్ళ నరహరి గౌడ్, ఇక్కే కొండల్, గండికోట యాదయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## అమీర్‌పేట్‌లో ఘనంగా దుర్గామాత ప్రతిష్ఠా పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని అమీర్‌పేట్ గ్రామంలో.. ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీశ్రీ దుర్గామాత ప్రతిష్ఠ పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి వారికి గ్రామ పెద్దలు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ:-గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐకమత్యాన్ని పెంచుతాయి,యువత సంప్రదాయాలను కాపాడుతూ ముందుకు సాగాలి అని అన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుగొమ్ము లో అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ మాస ఉత్సవాలు

### ఘనంగా అంగన్వాడి కేంద్రంలో బతుకమ్మ సంబరాలు::::::::





నేరేడు గొమ్ముసెప్టెంబర్ 22 వార్త మిర్రర్ పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలని అప్పుడే ఆరోగ్య భారతం సకారం అవుతుందని పిల్లలు భవిష్యత్ దేశ సంపదని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి అన్నారు. నేరేడు గొమ్ము మండల కేంద్రాలలో పోషణ మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులు గా జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి దేవరకొండ సిడిపిఓ చంద్రకళ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం శిశువు పుట్టినప్పటి నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రా పాలు పాలు వెంటనే పట్టించాలని ఆరు నెలల వరకు తల్లిపాలు తప్పనిసరిగా బిడ్డకు పట్టించాలని ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం గర్భిణీలు బాలింతలు పౌష్టికత ఆహారం కోసం ఆకుకూరలు తృణధాన్యాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. రక్తహీనతను తగ్గించడానికి తీసుకోవాల్సిన ఆహార నియమాలు కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఆరోగ్య పరీక్షలను కూడా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన అంగన్వాడీ సూపర్వైజర్లు ఆయాలు టీచర్లు అందరూ కలిసి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు బతుకమ్మ ఆటపాటలతో చక్కటి పండుగ వాతావరణం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు..ఈ కార్యక్రమంలో వారితోపాటు సూపర్ వైజార్ శోభ మేరీ సత్య కుమారి ప్రసన్న అంగన్వాడీ టీచర్లు గర్భిణీల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22 :మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్గూడ గ్రామం జైశంకర్ కాలనీ, సాయిరాం కాలనీ ముంపుకు గురైన ప్రాంతాలను మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యక్షంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముంపుకు గల అసలు కారణాలు తెలుసుకున్నారు.ముఖ్యంగా మున్సిపల్ సిబ్బంది అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికలో కనీసం నాలాలలోని మట్టి, చెత్త తొలగించకపోవడం ప్రధాన కారణమని స్పష్టం చేశారు.వర్షాలు పడ్డాక నాలాల దగ్గరికి వెళ్లి పరిశీలించడం కాకుండా, ముందుగానే నాళాలను శుభ్రం చేస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు.వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.తక్షణమే కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని బిఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ పర్యటనలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి ముత్యాల కృష్ణ,ఏనుగు రామిరెడ్డి బోయపల్లి శేఖర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

### -చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 22 : చౌటుప్పల్ పురపాలక కేంద్రం గాంధీ పార్క్ పరిధిలోని ప్రతిభ ఒకేషనల్, శ్రీ మేధా జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పలు విషయాల పట్ల అవగాహన కల్పించారు. సీఐ మన్మథ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు పెరుగుతున్న సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ మోసాలకు గురికాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చుట్టూ సమాజాన్ని విద్యార్థులు జాగృతం చేయాలన్నారు. మొబైల్ ఫోన్ ద్వారానే 90% పైగా సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని లక్ష్యంగా చేసుకొని నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. వాటి కట్టడికి అప్రమత్తత ఒకటే మార్గమన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వైపు వెళ్తే జీవితాలు నాశనం అవుతాయని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు క్షణికావేశలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం పెరిగిన తర్వాత మహిళలు, చిన్నపిల్లలపై నేరాలు ఎక్కువ అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల వినియోగంతో ఆలోచన విధానాలలో మార్పు చేసుకుని దురగాథలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. వాటిని కట్టడి చట్టాల ద్వారానే కాక మనుషుల మస్తిష్కాల్లో మార్పు రావాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ అజయ్ భార్గవ్, ఎస్ ఐ




నర్సిరెడ్డి, కళాశాల కరస్పాండెంట్ సిల్వేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు రాజేష్, లింగస్వామి, నవ్య, రజిత, పి జ్యోతి, భాగ్యలక్ష్మి, ఎల్ జ్యోతి, ప్రత్యూష, రాజు, బాలకృష్ణ, రాజశేఖర్ రెడ్డి, జంగారెడ్డి, రాణి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన చందన స్కూల్ ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి, గోవర్ధన్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 22

చౌటుప్పల్ పట్టణం కు చెందిన నిరుపేద చేనేత కార్మికుడు మెరుగు సత్యనారాయణ కుటుంబానికి చందన స్కూల్ ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి, గోవర్ధన్ దంపతులు రూ 5000 ఆర్థిక సహాయం అందజేశారు. మగ్గంపై వస్త్రాలు నేసే సత్యనారాయణ రెండేళ్ల నుంచి పక్షవాతంతో మంచం పట్టాడు. అతని భార్య వరమ్మ పై కోతి దాడి చేయడంతో మోరీలో పడిపోవడంతో కాలు విరిగింది. వీరి ఐదుగురి కుమార్తెల్లో అజంత పోలియో వ్యాధితో 20 ఏళ్లుగా నడవలేని స్థితిలో ఉంది. ఈ కుటుంబం దయనీయ పరిస్థితిని గమనించి కుటుంబ పోషణ కోసం రామేశ్వరి, గోవర్ధన్ దంపతులు ఆర్థిక సహాయం చేశారు..



## ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాల ప్రారంభం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 22: శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి మొదటి రోజు పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. దుర్గామాత విగ్రహ దాతలు మాజీ పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు పూజా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, గుర్రం వెంకటేష్, వర్కాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ, మాజీ దేవాలయ ధర్మకర్త ఉప్పల కృష్ణ దంప తులు, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు రాఘవరెడ్డి, బొడిగే బాలకృష్ణ గౌడ్, గుజ్జుల రవీందర్ రెడ్డి, చింతల తిరుమలరెడ్డి, బత్తుల విప్లవ్ గౌడ్, బొంగు జంగయ్య గౌడ్, వర్కాల రాము గౌడ్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, బాల్యం వెంకటాచలం, ఆవుల యేసు , ఉప్పల కేదార్నాథ్ దీపిక దంపతులు, బొబ్బిల కాలేశ్వరం, బొబ్బిళ్ళ రాజేందర్, ఓరుగంటి రాజేందర్, మహేందర్, బొబ్బిలి సుభాష్, జక్కర్తి శేఖర్, రాజపేట అశోక్ గౌడ్, మార సంగమేశ్వర్, పోలోజు శ్రీలత, సింగిరెడ్డి రజిత, మామిడి వెంకటమ్మ, దేవాలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ, పెద్ది కిషోర్ శర్మ, రోహిత్ మిశ్రా వేద మంత్రోత్సరముల మధ్య దుర్గ మాత మొదటి రోజు పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



## శ్రీ కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రుల వేడుకలను ప్రారంభించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ , సెప్టెంబర్ 22:- (వార్త మిర్రర్) యాద్గారుపల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రులు, శ్రీ కనకదుర్గ అమ్మవారి జెండాను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆలయ నిర్మాణ బంటు వెంకటేశ్వర్లు తో కలిసి సోమవారం ఆవిష్కరించి శరన్నవరాత్రుల ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శీను, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, కంచర్ల రమేష్ రెడ్డి, జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి వెంకటరెడ్డి, కంచర్ల పద్మ, అప్పనబోయిన వెంకటయ్య, గాయం రజిత, బంటు రేణుక, పాదుర యాదగిరిరెడ్డి, బంటు దేవరప్రసాద్ సురేష, బంటు రామచంద్రు, శంకర్, చంద్రమౌళి, యాదగిరి, పాదురి లింగారెడ్డి, గార్లపాటి రామచంద్రారెడ్డి, వెంకన్న, శ్యామ్, శ్రీరామ్రెడ్డి రమేష్ గుడి అర్చకులు నాగేంద్ర శర్మ మంత్రోచ్చరణతో నవరాత్రులు ప్రారంభించారు.



## ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాల ప్రారంభం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 22 : శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీ శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి మొదటి రోజు పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. దుర్గామాత విగ్రహ దాతలు ఎం కోటేశ్వరరావు పూజా నిర్వహించారు.మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీశైలం గౌడ్, చింతల ప్రభాకర్ రెడ్డి,ఉష్కావుల శీను గౌడ్, అన్నెబోయిని గోవిందరాజు,తూర్పునూరు నరసింహ గౌడ్,నకిరేకంటి శ్రీశైలం,శివగోని మహేష్ గౌడ్,ఉదరి యాదయ్య ఆరుట్ల లింగస్వామి,గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జక్కర్తి శేఖర్ గౌడ్,ఉదరి మారయ్య, తదితరులు పాల్గొన్నారు..